**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.04.07.2018.**

# సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్ సముదాయంలో మెడికేర్ సెంటర్ ప్రారంభం

రాష్ట్రం వేరుపడి క్రొత్త రాజధానిలో విజయవాడ నగరం భాగమైనప్పటి నుండి విజయవాడ పోలీస్ శాఖలో అంతర్భాగంగా ఉన్న మరిన్ని శాఖలు కలవడంతో సిబ్బంది సంఖ్య పెరిగారు. ఈ క్రమంలో విజయవాడ నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, పోలీస్ కుటుంబాల సంక్షేమం మరియు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నగర పోలీస్ కమీషనర్ గారు పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది. విజయవాడ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్య పరిరక్షణ కోసం శాశ్వతంగా హస్పటల్‌ను నిర్మించాలని సంకల్పించి, ప్రతి 800 నుండి 1000 మంది నివసించే పోలీసు కార్వర్ట్సు సమీపంలో ఒక హాస్పటల్ ఉండేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది.

ఈ నేపథ్యంలో గతంలో ఉండే డిస్పెన్సరీని సంక్షేమ నిధులతో సీటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్ సముదాయంలో పోలీస్ మెడికేర్ సెంటర్‌ను నూతన హంగులతో క్రొత్తగా నిర్మించి ది.04.07.2018న నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ప్రారంభించడం జరిగింది.

2015 నుండి ఒక డాక్టర్ గారు కూడా ఈ హాస్పటల్‌కు ఎలాట్ చేయడం జరిగింది. ఈ హాస్పటల్‌లో పోలీసు వారికి ఉచితంగా మందులు కూడా ఇవ్వబడతాయి.

డీప్ ఫౌండేషన్, ఆంధ్రాహాస్పటల్, సంధ్యా ఐ హాస్పటల్, రోహన్ డెంటల్ హాస్పటల్ వారి సౌజన్యంతో నగరంలోని వివిధ హాస్పటళ్ళకు చెందిన ప్రముఖ వైద్యులు మెడికేర్‌ను రోటీన్ పద్దతిలో సందర్శించడం ద్వారా పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబాలకు వైద్య సేవలు అందిస్తారు. అలాగే వివిధ రకాల మహిళా సంబంధిత సమస్యలకు మహిళా వైద్యులతో పరీక్షలు నిర్వహించి వైద్యం చేయబడుతుంది. అలాగే సాధరణ, డెంటల్, కళ్ళకు సంబంధించిన ఆధునిక పరికరాలను ఇందులో ఏర్పాటు చేసి వైద్యం అందించడం జరుగుతుంది. ఈసిజి, రక్త పరీక్షలు ఈ కేంద్రంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. రోగి సమస్య పెద్దగా ఉన్న సందర్భంలో మెరుగైన వైద్యం కోసం సంబంధిత హాస్పటల్‌కు పంపి సిబ్బందికి వైద్యం చేయించడం జరుగుతుంది.

-- xx --